REGD. NO. A. 18 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 9-6-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 23

## వివాదాస్పదమైన ఆంధ్ర వైస్‌చాన్సిలర్ పదవి

కేవలం విద్యావిషయకమైన ఆంధ్రాయూనివర్సిటీ వైస్‌చాన్సిలర్ నియామకం వివాదాస్పదమై, ప్రతిష్టంభన ఏర్పడింది. క్రొత్త అభ్యర్థుల జాబితాను పంపవలసినదిగా గవర్నర్ కోరగా, యూనివర్సిటీ సిండికేట్ ఆ విధంగా జేయుటకు తమకు అధికారం లేదని తీర్మానించడంతో, ఆ బాధ్యతంతా ప్రభుత్వంమీదనే పడింది. ఇక ఆంధ్ర యూనివర్సిటీ చట్టాన్ని సవరించనిదే యీ ప్రతిష్టంభన పరిష్కారమయ్యేట్టులేదు. అందుకు ఆర్డినెన్స్ జారీజేయాలా లేదా అనేవిషయం లీగల్‌శాఖ పరిశీలనలో వున్నదట. ఈ ప్రతిష్టంభన ఎట్లా పరిష్కారమౌతుందో వేచిచూడాలె.

యూనివర్సిటీలు స్వయంపాలిత సంస్థలు. వీటిలో ప్రభుత్వ జోక్యం ఏమాత్రం పనికిరాదు. వైస్‌చాన్సిలర్ పదవి రాజకీయ నియామకమైతే, ప్రజాస్వామ్యం అవహేళన పాలౌతుంది.

## హైదరాబాదు లేఖ

### ● బేగంపేటలో సచివాలయ భవనాల నిర్మాణంవల్ల సికింద్రాబాదుకు ప్రాధాన్యం
### ● మంత్రివర్గంలో మార్పులు చేర్పులు లేకుండా అందరిదృష్టి శ్రీ సంజీవరెడ్డివైపే

నూతన సచివాలయ భవనాలు బేగంపేటలో నిర్మించడానికి నిర్ధారణైపోయింది. బేగంపేట విమానాశ్రయానికి హుస్సేన్ సాగర్ ఉత్తరవైపు గట్టుకు మధ్యప్రాంతంలో బేగంపేటరైల్వేస్టేషనుకుదగ్గరలో, ముందుగా మూడంతస్తుల పెద్ద సచివాలయ భవనాన్ని ప్రస్తుతానికి నిర్మిస్తారు. అనంతరం, సింహద్వారంలో అంతస్తుగూడా నిర్మిస్తారట. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ యీ నూతన సచివాలయ భవనాలకు శంకుస్థాపనచేస్తారు. వచ్చే సెల రాష్ట్రపతి దక్షిణ రాజధాని నగరం, యీ హైదరాబాద్‌కు వచ్చినపుడు వారు శంకుస్థాపనచేస్తారు. భవన నిర్మాణ కార్యకలాపాలు వెన్వెంటనే ముమ్మరంగా ప్రారంభం కాకపోయినా, యీ సంవత్సరం బడ్జెటులో సూచనప్రాయంగా కేటాయించిన మొత్తానికి మించియే, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో వెచ్చించి, ఎన్నికలనాటికి యీ నూతన సచివాలయ భవనాన్ని ఒక మహాయిదారూపంలో ప్రజలకు చిహ్నంగా చూపాలనే పట్టుదల మంత్రివర్గమునకు ఏర్పడుతున్నది.

బేగంపేట సచివాలయము పరిసరాల లోను, ముఖ్యంగా అటు అమీర్‌పేట, ఇటు సికింద్రాబాద్‌లోని గరీబ్‌నగర్, ప్రాంతానికి యిక కళకళలాడే మహర్దశ ఏర్పడనున్నది. ఇంతకాలం రాజకీయ కార్యాలయాల ప్రసక్తి లేకుండా, కేవలం వ్యాపారకూడలిగా, రైల్వే జంక్షన్‌గా, పైకివచ్చిన సికింద్రాబాద్ నగర భాగం శోభాయమానమయ్యే శుభదినాలకు, యీనూతన సచివాలయ భవన శంకుస్థాపన నాంది కాగలదు. దానితోగాని హైదరాబాదునగరపు అతసవ్యపు సంస్కృతీప్రభావం కొంతగా వెనుకాడ నారంభించదు.

నూతన సచివాలయ భవనాల నిర్మాణం త్రైవార్షిక ప్రణాళికలో భాగం. మూడేళ్ల మీదగాని భవననిర్మాణం పాంతం పూర్తి కాదు. ఆనాటికి నగరంలో, నలుమూలలా, అద్దె భవంతుల్లో వుంటున్న రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల నన్నిటినీ సెటి సచివాలయ ఆవరణలోకి తరలిస్తారు. ఈలోగా నగరంలోని అద్దె కార్యాలయాల అభివృద్ధిపనులు నిల్పిచేసి, తద్వారా కొన్నివేల రూపాయలు ఆదాచేయుటంకూడా జరుగుతుంది.

నూతన సచివాలయ భవన స్థలి నిర్ణయం దృష్ట్యా నగర రవాణాసౌకర్యాలు పెంపొందించేందుకు మార్గోపాయాల అన్వేషణకు రోడ్డురవాణాసంస్థకూడా పూనుకొన్నది. ఈ నూతన సచివాలయం ముఖ్యంగా మలక్ పేట, మల్లేపల్లిలాన్సరమాత్రం కాగా దూరమౌతాయి. నగరపు నడిబొడ్డుఅయిన సుల్తాన్‌బజారు కోటీప్రాబల్యం అడిద్ద్ను, నాంపల్లి రోడ్డుకు, సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి రోడ్డుకు సంక్రమించవచ్చును.

*

శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటన గత ఆదివారం, కడపలో ప్రారంభమైంది. వారివెంట అల్లూరి, బ్రహ్మానందరెడ్డిగారలు ఉన్నారు. ఈ త్రిమూర్తి పర్యటనను పురస్కరించుకొని, ఆయా జిల్లాలలో కాంగ్రెసు అభ్యర్థుల నియామకాది విషయాలలో ఏకగ్రీవాభిప్రాయ సాధనకు ప్రయత్నంజరిగే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

మంత్రులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, పట్టాభి రామారావుగారలిరువురు వ్యక్తిగా తమకు సంబంధించినంతవరకు, శ్రీ సంజీవరెడ్డిగారితో మంతనాలు ప్రారంభించారనీ, వారి అనుసంధాన, సమన్వయీకరణకు ప్రముఖులు కొందరు ప్రయత్నిస్తున్నారనీ ఒక పరమరహస్యం బహిర్గతమైంది. ఇది ఒక విధంగా ఆద్యతనపరిస్థితులలో విపరీత పరిణామాలకు దారితీయకపోయినా, సుదూరవాతావరణంలో దూరదృష్టితో చూస్తే అల్లూరి వర్గానికి బలహీనతగా తోస్తున్నది. ముఖ్యమంత్రికూడా, తన వ్యతిరేకవైఖరిని హెచ్చుగా అనుసరిస్తున్నట్లునూ, కేవలం అల్లూరి చేతిమనిషిగా వ్యవహరించుటలేదని ఆయన సన్నిహితులు గొప్పగా చెప్పుకుంటున్నారు. ఈ విధంగా, మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు కొత్తగాలేకుండానే, అందరిదృష్టి, ఎన్నికలు దగ్గరకొస్తున్నకొద్దీ, ప్రత్యక్షంగానూ, అప్రత్యక్షంగానూ శ్రీ సంజీవరెడ్డివైపు ప్రసరిస్తున్నది. ఈ వాతావరణంలోనించి ఉద్భవించుతూన్న అనుమానాలను చక్కబెట్టుకొని, ధృవీకరించుకోడానికి శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటన తోడ్పడుతుంది. దానితో వర్గవైషమ్యాలను తగ్గించుటలో శ్రీ సంజీవరెడ్డి శక్తిసంయుతుడు కాగలడని పిస్తున్నది.

ఒక్కొక్క జిల్లాలో శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటనసమయంలో బయటపడిన రాజకీయ కారయుక్తులను సవిమర్శకంగా పరిశీలించటం చాలాఅవసరం. అనంతరంగానే 1962 లో ఆంధ్రప్రదేశ్ నాయకత్వం ఎవరిదీ అని తెల్పటం సాధ్యంకాదు.



వర్గ వైషమ్యాల సమయింపుకు వీరి పర్యటన దోహదమిస్తుందా?

## పంచాయతీరాజ్యం పనిజేస్తున్న విధం

### శ్రీ బల్వంతరాయ్ అధ్యక్షతన పరిశీలక సంఘం

ఆంధ్రప్రదేశ్‌లో అధికార వికేంద్రీకరణం ఎట్లాపనిజేస్తున్నది పరిశీలన జేయించుటకు ఆంధ్ర ప్రభుత్వం నియమింపదలచిన సంఘానికి, పంచాయతీ రాజ్యం పిత అనదగిన శ్రీ బల్వంతరాయ్‌మెహతా అధ్యక్షత వహించుటకు అంగీకరించారట. పరిశీలక సంఘంలో మిగత సభ్యుల నియామకం యింకా జరుగలేదు.

పంచాయతీ రాజ్య పథక సృష్టికర్త అయిన శ్రీ బల్వంతరాయ్ మెహతాయే ఆచరణలో దీని మంచిచెడుగులను పరిశీలించడం బాగుంటుందని భావనగర్ కాంగ్రెస్ సమయంలో తాను సూచించినట్లు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నెల్లూరు సభలో వెల్లడించివున్నారు.

ఈ పరిశీలక సంఘం అన్ని సమితులు తిరిగి సమగ్ర పరిశీలన జరిపి లోటుపాట్లు సవరింపుకు తగిన సూచనలుచేస్తే, యీపథకం యింకా విజయవంతంగా అమలుజరిగే వీలుంటుంది.

## అవకాశం విడువకండి

* * *

రాణీ వాయిల్


అన్ని రంగులు వచ్చియున్నవి.

గజం రూ. 3—50 న. పై.

ఫోన్ : 150

★★ క్లాత్ ప్యాలెస్ ★★

ట్రంకురోడ్డు—నెల్లూరు




# ● వియన్నా పర్యవసానంగా రష్యా-అమెరికాల సహజీవనం ఏతీరుగా సాగుతుంది?
# ● ప్రపంచ సానుభూతిపొందిన అంగోలా ఉద్యమం
# ● అల్జీరియా పరిష్కారం సులభంకావాలంటే

క్రోశ్చేవ్—కెనడి వ్రతమండి ఈపాటికి సంప్రదింపులు ముగించుకొని ప్రకటనలు చేసి, ఎవరి దారిన వారు పోయివుంటారు. కాని వియన్నాకు వెళ్ళేలోపుగా అమెరికా వైపున జరిగిన సన్నాహాన్ని పరిశీలిస్తే, రష్యా-అమెరికాల సహజీవనం ఏతీరుగా సాగిపోతుందో తెలియగలదు.

ప్రపంచయుద్ధం రాకూడదు — దానిని ఉభయపక్షాలలో ఎవ్వరూ రానివ్వరు. అది స్పష్టమైపోయింది. అనగా 'ఉష్ణయుద్ధం' కాక 'శీతలయుద్ధమే' మిగిలింది. శీతల యుద్ధరంగాలలోని ఘర్షణలమూలాన ఉష్ణయుద్ధం ప్రచండంగా ప్రపంచం మొత్తాన ప్రజ్వరిల్లే భయమేకాస్తి. హాయిగా, తీరికగా శీతల యుద్ధరంగాలలో కృషి నిరాటంకంగా సాగిపోగలదు.

ఈ శీతలయుద్ధంలో ఒకపక్షపు నినాదం 'కమ్యూనిజం—దాని అంతిమ విజయం' ఇది క్రూశ్చేవ్ కావుటా. దీనికి ప్రతిగా 'స్వేచ్ఛా పతాక'ను కెన్నడీ సృష్టించాడు. ఈ రెంటికీ ఇక నిరంతరాయంగా పోరాటం సాగిపోతుంది.

కమ్యూనిస్టేతర దేశాలలో కమ్యూనిస్టు పార్టీలుంటూ అవి బహిరంగంగానో లేక రహస్యంగానో సందర్భానుసారంగా కృషి చేస్తున్నట్లే, స్వేచ్ఛాపతాక పార్టీలు ఇకమీద కమ్యూనిస్టు దేశాలలో కృషిచేయగలవని అమెరికా నీతి నిర్ణయమైనట్లు వినికిడి.

కేవలం అటూ - ఇటూగాని దేశాలలో ఉభయులు పోటాపోటీలుపడి వాటిని తమ వంకకు మరలించుకునే యత్నంచేస్తారు.

అందులోని అధ్యాయమే జాన్సన్ ఆగ్నేయాసియా పర్యటనం; అమెరికా రాయబారి గల్ బ్రెత్ స్వదేశానికి వెళ్ళిరావడం. అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ ఒక దృఢమైన అభిప్రాయాన్ని కలిగించుకొని యాత్రముగించుకొని వెళ్ళినాడు. తాను సంచరించిన ప్రాంతానికి నాయకుడు కాగలవాడు నెహ్రూయేనని ఆయన విశ్వసించి, ఆమాట మన పాత్రికేయులతో కూడా చెప్పివెళ్ళినాడు, ఈ ప్రాంతంలోని దేశాల ప్రతినిధులంతా కలిసి ఉమ్మడి సమస్యలను చర్చించుకొనే లెబ్బో వలెనని కూడా ఆయన సలహా యిచ్చెను. అయూబ్ సమక్షంలోనే ఈ మాటలన్నీ చెప్పి ఆయన వెళ్ళెను.

ఆ సమయంలో అయూబ్ గాని, పాక్ పత్రికలు గాని ఏమనలేదు గాని తరువాత 'ఇదే మన్యాయం?' అన్నట్లు అంతా వ్యాఖ్యానించారు. కాశ్మీర్ సమస్యను లేవదీసి, దానిని తమకనుకూలంగా పరిష్కరించుకోడానికి వీలుండేటట్లు ఇతర రాజ్యాలతో సంప్రదింపులు సలుపుటకు గాని అవకాశమివ్వని ఈ అమెరికన్ లోకోద్ధరణ మాంగామా ఎందుకు? అని పాక్ ప్రభుత్వ అభిప్రాయం.

ఈ గొడవ ఎట్లావున్నా, థాయిలాండ్ మొదలుకొని ఇండియావరకు స్వేచ్ఛాపతాక నాదరించే దేశాలు సాధించిన ఘనకార్యాల పట్టికను చేర్కొని, ఈ విధంగా వృద్ధిచెందే సీమల భవిష్యత్తును సుస్థిరం చేసేందుకు అమెరికా అభయహస్తం వుండనేవున్నదని జాన్సన్ ప్రకటించెను.

క్రూశ్చేవ్ ఆవైపునుంచి తన అజెండాని తానుతెచ్చుకొని కెన్నడీతో సంప్రదింపులకు వచ్చివుంటాడు.

ఆ చర్చలమూలంగా లావోస్ సమస్య పరిష్కారం ఐపోతుందని అనుకుంటున్నారు. అదెట్లాగైనా పరిష్కారమై పోతూనేవున్నది.

లావోస్ రాజకుమారుల రాజకీయాల విచిత్రగతిని వర్ణింప శక్యముగాదు.

వియన్నా సంప్రదింపులలో 'ప్రభువు' లిద్దరూ ఒకరొక్కరు చక్కగా గుర్తించి, తమరిని ఎదుర్కొన్న సమస్యలలో కట్టు-విడుపుల సౌలభ్యాన్ని గమనించి, మొత్తాన లోక సంహారం ఒక్కమ్మడిగా కాకుండాచేసి, శాంతియుతమైన అనగా ప్రపంచయుద్ధ రహితమైన ప్రపంచంలో తమ ఆదర్శాల స్పర్ధను సాగించుకునే విధానంపై ఒక అగ్రిమెంటుకు రాగలరని తోస్తుంది.

◆ ◆ ◆

కాంగోనుంచి మన దయాళ్ వచ్చివేస్తున్నాడు. అక్కడి పరిస్థితి చక్కబడడమే మన వుద్దేశ్యం గనక, ఆయన తిరిగివచ్చినప్పటికీ అక్కడిపరిస్థితి అధ్వాన్నం గాకుండావుంటే సంతోషమే.

కాసావూబూ - గిజెంగా స్పర్ధ పర్యవసానం ఇంక తేలవలసియున్నది. కటాంగా పీడ వదలినట్లే. షోంబే భద్రంగా బందిఖానాలో వున్నాడు.

◆ ◆ ◆

ఈ కాసావూబూ ప్రోత్సాహంవల్లనే అంగోలాలో తిరుగుబాటు ఎక్కువైనది. ఈయన 'రాజ్యా'నికి పక్కనే వున్నది ఫ్రెంచివిముక్త కాంగో. అక్కడి నాయకులు, ఈయన ఒకే అఫ్రికన్ తెగకు చెందినవారు. ఆతెగకే అంగోలాజనం చెందినవారు. బెల్జియన్లు కాంగోను వదలిపోగానే, పోర్చు

—కొరవ 11-వ పేజీలో.

## జోర్డాన్ రాజు రెండవ పెండ్లి

16 లక్షల జనంగల జోర్డాన్ దేశపు పాతికేళ్ల వయస్కుడైన రాజు హుస్సేన్, 20 ఏండ్ల బ్రిటిష్ యువతి టోనిఅర్విల్ గార్డినర్‌ను రెండవపెండ్లి చేసుకున్నాడు.

ఈపెండ్లికి జోర్డాన్ మంత్రివర్గము, హుస్సేన్ తల్లి సుతరాము సమ్మతించ లేదు. హుస్సేన్ పట్టువిడువలేదు. అవసరమైతే రాజ్యపరిత్యాగం చేస్తానని బెదరించాడు. కాని క్రొత్త పెండ్లికూతురు తాను పట్టపురాణిగాగాక హుస్సేన్ ప్రియురాలుగా వుండుటకు సమ్మతించగా, వారి వివాహానికి అందరి అనుమతి లభించింది.

హుస్సేన్ మొదటిభార్య దీనా అతని కంటే ఏడేండ్లు పెద్ద, అతనికంటే పొడవు, అతనికంటే ఎక్కువ (ఎం. ఏ.) చదువుకున్నది. క్రొత్త పెండ్లికూతురు హుస్సేన్‌కంటే ఐదేళ్లు చిన్నది, 4 అంగుళాలు పొడవు తక్కువ, అతని వలెనే అమెరికా డిగ్రీలులేవు!

